# ఆదిలాబాద్-మంచిర్యాల

సూర్య

తెలుగు దినపత్రిక

www.suryaaa.com

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం 19 జనవరి 2025 , పేజీలు 07




## రైతు ఉత్పత్తి సంఘాలదే భవిష్యత్తు

**- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా**



**ఉట్నూరు,సూర్య మేజర్ న్యూస్ :** రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి రైతు ఉత్పత్తి సంఘాలు దోహదపడతాయని, భవిష్యత్తులో రైతుల స్థితిగతులను తీర్చిదిద్దటంలో రైతు ఉత్పత్తి సంఘాలు కీలకపాత్ర పోషిస్తాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా పేర్కొన్నారు.శనివారం ఉట్నూరు ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో ట్రైకార్ మొదటి దశ చెక్కులను ప్రాజెక్టు అధికారిణి లబ్ధిదారులకు అందించారు. ట్రై కార్ ద్వారా ఆసిఫాబాద్ జిల్లా జైనూర్,రెబ్బెన రైతు ఉత్పత్తి సంఘాలకు మొదటి దశ రాయితీగా ఒక్కో రైతు ఉత్పత్తి సంఘానికి రూ. 7.50 లక్షలు చొప్పున మొత్తం 15 లక్షల రూపాయలు విడుదల అయ్యాయి. వాటికీ సంబంధించిన రాయితీ చెక్కులను రైతు ఉత్పత్తి సంఘాల సభ్యులకు ఐటీడీఎ కార్యాలయంలో ప్రాజెక్టు అధికారి ఖుష్ గుప్తా అందించారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఉద్యాన అధికారి గుడిమల్ల సందీప్ కుమార్, సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ సుజాత, రైతు ఉత్పత్తి సంఘాల సభ్యులు వినోద్, ప్రశాంత్, ప్రజ్ఞా శీల్, బోర్డు డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

---

అర్హులకు సంక్షేమ పథకాలు

## అందేలా కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు పకడ్బందీగా సర్వే నిర్వహించాలని జిల్లా



కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని జూబ్లీ మార్కెట్ సమీపంలో రైతు భరోసా పథకంపై నిర్వహిస్తున్న వ్యవసాయ భూముల సర్వేను శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయానికి యోగ్యమయ్యే భూములను మాత్రమే రైతు భరోసా పథకానికి వర్తింపచేయాలని సూచించారు. నాలా, ఇండ్లు, వెంచర్లు, ప్లాట్లుగా మార్చిన భూములను జాబితాలో తీసుకోవద్దన్నారు. అనర్హులకు ఎట్టి పరిస్థితిలో ప్రభుత్వ పథకాలను వర్తింప చేయొద్దని నిష్పక్షపాతంగా సర్వే చేయాలని ఆదేశించారు. పట్టణంలో పలుచోట్ల కూరగాయల అమ్మకాలు జరపడం వల్ల జూబ్లీ మార్కెట్ లో కూరగాయల విక్రయాల వ్యాపారం నష్టతరంగా ఉందని కలెక్టర్ దృష్టికి వ్యాపారులు తీసుకపోగా సంబంధిత అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం జనకాపూర్ నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డుల సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే , వ్యవసాయ శాఖ అధికారి మిలింద్ కుమార్ ,మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

---

## తిర్యాణి మండలంలో సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**తిర్యాణి జనవరి 18 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలో శనివారం అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డేవిడ్, పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని గిన్నె దారి గ్రామంలో కొనసాగుతున్న రైతు భరోసా రేషన్




కార్డ్ సర్వేను స్థానిక తాసిల్దార్ సూర్య ప్రకాష్, తో కలిసి పరిశీలించారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు చేరుకునే విధంగా పగడ్బందీగా సర్వే చేపట్టాలని అధికారులకు సూచించారు. నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వం పథకాలు చేరినప్పుడే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినోద్ ఏఈఓ శ్రావణ్ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

---

## ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ఫలాలు

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

2లో



---

## ఓటు లాంటిది ఇంకొకటి లేదు

**- నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

ఈ నెల 25వ తేదీన 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ జాతీయ ఓటరు దినోత్సవంలో "ఓటు లాంటిది ఇంకొకటి లేదు నేను ఖచ్చితంగా ఓటు - వేస్తాను" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ( మిగితా...2లో )

---

అక్రమంగా అటవీ భూములను సాగుచేస్తే

## కఠిన చర్యలు తప్పవు



**బెల్లంపల్లి, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్:**

అడవి భూములను అక్రమంగా సాగు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ అన్నారు. తాండూర్ మండలం అచ్చులాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం,972లో 13 గుంటల విస్తరణ భూమిని అప్పటి మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు డీ4-ఏ/436/2020, (2021)లో అటవీ శాఖకు గతంలో కేటాయించారు. ఇందులో కొంతమంది అక్రమంగా మామిడి తోటను పెట్టడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం రోజున డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి శాఖ, అడవి శాఖ సర్వే నెం,972 లోని 13 గుంటల భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాండూర్ పోలీస్ శాఖ పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఎవరైనా సాగు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇందులో గిర్దవరి ఎజాజ్జోద్దీన్, తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి శాఖ, అటవీశాఖ అధికారులు ఉన్నారు.

---

వ్యవసాయ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో

## సాగు భూముల సర్వే

**మందమర్రి, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**

వ్యవసాయ భూములకు మాత్రమే రైతు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా మందమర్రి మండలంలోని అందుగులపేట గ్రామంలో శనివారం సాగుభూముల సర్వే నిర్వహించింది. రైతు భరోసా పథకంతో రైతులకు ప్రభుత్వం అందించే 12 వేలు పెట్టుబడి సాయం రైతులకు మాత్రమే అందించేందుకు ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టింది. ఈ మేరకు రైతుల సర్వేలో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రైతు సర్వే నెంబరు, రైతులు సాగు చేస్తున్నట్లు నిర్ధారణ వివరాలతో పాటు, సాగుకు అనుకూలంగా లేని భూమిని నిర్ధారించి గ్రామసభల్లో అర్హులైన రైతుల పేర్లు ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏ డి బానోత్ ప్రసాద్, మండల తహసిల్దార్ సతీష్ కుమార్, ఏఓ జ్యోతిర్మయి, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ కడారి జీవన్ కుమార్, ఆర్ఐ గణపతి, ఏఈఓ ముత్యం తిరుపతి, గ్రామ కార్యదర్శి వీరేందర్, గ్రామ రైతులు హనుమంత రెడ్డి, ముత్యం రాజేష్ బండారి కృష్ణ, రేగుంట రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.



---

ఆరోగ్య పాఠశాల పై

## సమీక్ష సమావేశం

**- ఆరు సూత్రాలు పాటించాలి**

**- మూడు నెలలు కాదు ఎల్లప్పుడు పాటించాలి**

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

ఆరోగ్య పాఠశాల పై జిల్లా పాలనాధికారి రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో వచ్చిన మార్పులను 44 ప్రభుత్వ పాఠశాల నుండి వచ్చిన స్టూడెంట్ చాంపియన్ విద్యార్థులు జిల్లా పాలనాధికారికి వివరించారు.ఆయా పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్టూడెంట్ చాంపియన్‌లు పాల్గొన్నారు.ఆరు సూత్రాల అమలు ప్రతి సోమవారం వ్యక్తిగత పరిశుభ్రత,మంగళవారం పోషకాహారం పై అవగాహన , బుధవారం ఒత్తిడి నివారించుకునే మార్గాలు, గురువారం డ్రగ్స్ కు దూరంగా ఉండడం, శుక్రవారం కాలానుగత వ్యాధుల నివారణ,శనివారం వ్యక్తిత్వ వికాసంతో పాటు మరికొన్ని ఆరోగ్య అంశాలను చేర్చి విద్యార్థులకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఆరు సూత్రాల అమలులో విద్యార్థుల్లో చాలా మార్పులు వచ్చాయని,పొగాకు,.. ( మిగితా 2లో )

---

## తిర్యాణిలో 21న విద్యుత్ అదాలత్ కార్యక్రమం

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

తిర్యాని మండలంలోని విద్యుత్ వినియోగదారులకు ఏవైనా సమస్యలు



ఉంటే వాటి పరిష్కారం కోసం 21 తారీకు మంగళవారం రోజున మండలంలోని సబ్ స్టేషన్‌లో విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలో సమస్యలు ఉన్న విద్యుత్ వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సూర్య
ఆదివారం 19 జనవరి 2025

# ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ఫలాలు

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**కెరమెరి,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించే విధంగా అధికారులకు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని కెరమెరి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు సూపర్ చెక్, ఎస్. బి. ఎం. టాయిలెట్ కాంప్లెక్స్ మార్క్ అవుట్, సాకడ గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డుల క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమాల నిర్వహణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత దరఖాస్తుదారుల వివరాలను సేకరించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్. బి. ఎం. టాయిలెట్ కాంప్లెక్స్ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రైతు భరోసా, రేషన్ కార్డులు కార్యక్రమాలపై సమగ్ర విచారణ జరిపి ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా జాబితా రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుదారులలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు పథకాల వారీగా అధికారులను నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గోయగాం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, మధ్యాహ్న భోజన నాణ్యత, వంటశాల, రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి ధాన్యమైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఎంచుకున్న లక్ష సాధనకు కృషి చేయాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే వ్యక్తిలో విద్యాబోధన చేస్తూ తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం తకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు గురించి విద్యార్థుల పట్టణ సామర్థ్యాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వ్యవసాయ విస్తరణాధికారి, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు లాంటిది ఇంకొకటి లేదు

**- నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి...

ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారుల పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఆడియో, వీడియో సందేశాల ద్వారా ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతరత్రా శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ శాఖలు వారి కార్యాలయంలో ఓటరు ప్రతిజ్ఞ చేసి సంబంధిత సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేపట్టాలని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారిని సన్మానించి, ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలని అన్నారు.

## ఆరోగ్య పాఠశాల పై సమీక్ష సమావేశం

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

మొదటి పేజీ తరువాయి...

గుట్కా తినడం మానివేశారని, జంక్ ఫుడ్ తీసుకోవడం లేదని, క్రమశిక్షణ తో పాటు, అరోగ్య అలవాట్లను పాటిస్తూ, తల్లిదండ్రుల్లో మార్పులు తీసుకువచ్చామని విద్యార్థులు తెలిపారు. ఇదే పద్ధతిలో ముందుకు వెళతామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ ఈ మార్పు ఎప్పటికీ ఉండాలని, నెల రోజులపాటు పాటించి వదిలివేయవద్దని తెలిపారు. ప్రతీ రోజూ ప్రతీ పాఠశాలలో, ఉదయం ప్రార్థన సమయం లో, సాయంత్రం వేళల్లో ఆరు సూత్రాల తో పాటు యోగా నిర్వహించాలని, అన్ని పాఠశాలలు అరోగ్య పాఠశాలలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఇప్పటి వరకు 133 పాఠశాలలను రివ్యూ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం స్టూడెంట్ చాంపియన్ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి ప్రణీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక పోరులో కాంగ్రెస్ జెండా ఎగురాలి

**ఇచ్చోడ,జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలని, సర్పంచ్‌లు,ఎంపీటీసీలు మన వాళ్లనే గేలిపించాలని కార్యకర్తలకు, నాయకులకు మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ముఖ్య నేతలు,కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడారు. అనంతరం పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని, ఈ మేరకు నాయకులు,కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. ఈనెల 26 నుంచి నాలుగు సంక్షేమ పథకాలు అమలులోకి రానున్నాయని, లబ్ధిదారుల ఎంపికలో నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కీలకంగా వ్యవహరించాలన్నారు.



## మాదాపూర్ ఎంఆర్,పీఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు

**ఇచ్చోడ, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**

మండలం మాదాపూర్ గ్రామంలో మండల మార్ప్స్ ఇన్చార్జి చిట్టి రవి మాదిగ,ఎం ఎస్ అఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రీకాంత్ మాదిగ, లక్ష్మణ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మాదాపూర్ మార్ప్స్ గ్రామ కమిటీ



వేయడం జరిగింది. మాదాపూర్ గ్రామ అధ్యక్షులు ఉప్పులేటి రాజశ్వర్ ఉపాధ్యక్షులు దాసరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సోన్న రాజేశ్వర్, కోశాధికారి సోన్నా రూతిక్,ప్రచార కార్యదర్శి ఉప్పులేటి లక్ష్మణ్, సలహా సభ్యులు దాసరి లక్ష్మణ్, ఉప్పులేటి లచ్చన్న, నరేష్, తదితరులు ఉన్నారు.

## నాటు సారాయి స్థావరాలపై దాడులు

**బెజ్జూర్,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు శనివారం నాటు సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా లంబడిగూడ,సలుగుపల్లి,రెబ్బెన గ్రామాల్లోని నాటుసారాయి స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ వి.రవి తెలిపారు. ఈ దాడుల్లో 40 లీటర్ల నాటుసారాయిని స్వాధీన పర్చుకుని,800 లీటర్ల బెళ్ళం పానకాన్ని ధ్వంసం చేసి,ఏడుగురిపై కేసులు నమోదు చేసి,14 మంది నేరస్తులను బెజ్జూర్ తహశీల్దార్ భూమేశ్వర్ వద్ద బైండోవర్ చేసినట్టు తెలిపారు. నాటు సారాయి,గంజాయి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. వీటికి అలవాటైన వారి కుటుంబాలు రోడ్డున పడతాయని,పిల్లలు అనాధలు అవుతారని అన్నారు. కావున నాటు సారాయి అమ్మినా,తయారు చేసినా,సరఫరా చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. నాటు సారాయి సమాచారం తెలిస్తే సమాచారం అందించాలని కోరారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ లు పి.లోభానంద్,ఐ.సురేష్,బెజ్జూర్ ఎస్ఐ కె.ప్రవీణ్ కుమార్,సిబ్బంది పాల్గొన్నట్లు వారు తెలిపారు.



## ఇందాపూర్ వాగులో వ్యక్తి గల్లంతు

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఇందాపూర్ సమీపంలోని పెద్ద వాగులో వ్యక్తి గల్లంతైనా సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై గుపుల విజయ్ సంఘటన వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర లోని దేవాపూర్ దేవాడ గ్రామానికి చెందిన కోట్నాక మారు (30). 16తేదీన పోతురాజు జాతరకని చెప్పి ఇంటి నుండి బయలు దేరాడు. ఇంటికి తిరిగి రాకపోవడం మృతుడి తండ్రి దౌలత్ రావు పోతురాజు జాతరలో, ప్రక్క గ్రామాల్లో బంధువుల ఇండ్లలో వెతికిన ఆచూకీ లభించలేదు. జాతర చూసి తిరుగు ప్రయాణంలో వాగు దాటుటకు పడవ




వద్దకు వచ్చి వేచి చూసి నట్లు తెలిపారు. సమయం పడుతుందని సదరు పడవ నడుపు వ్యక్తి చెప్పగా,తనకు ఈత వచ్చని,వాగు ఈదుకుంటూ వెళ్తానని చెప్పినట్లు పడవ నడుపు వ్యక్తి చెప్పినట్లు మృతుడి తండ్రి పేర్కొన్నాడు. పిర్యాదు మేరకు వాగు వద్ద శనివారం గాలింపు చర్యలు చేపట్టాగా మృతదేహం లభ్యమైంది. సంఘటన స్థలాన్ని సందర్శించి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## తేజాపూర్ లో రైతు వేదికలో రైతు భరోసా సభ

**నెరడిగొండ జనవరి18 సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకానికి అర్హులను గుర్తించి వ్యవసాయ నికి యోగ్యతకానీ భూములను గుర్తించుటకు సహకారించాలని మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి,మండల ప్రత్యేక అధికారి రవీందర్ లు అన్నారు. శనివారం రోజున మండలంలోని తేజాపూర్ గ్రామ రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రైతులతో రైతు భరోసా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా సర్వేను పకడ్బందీగా చేపట్టాలని రైతు భరోసా సర్వేలో అర్హులైన లబ్ధిదారులకు గుర్తించి వ్యవసాయ యోగ్యత కాని భూములను గుర్తించలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది సంబంధిత అధికారులు రైతులు పాల్గొన్నారు.



# నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ కల్పనలో డీట్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది..జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**



నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ కల్పనలో డీట్ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ జిల్లా కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువకులకు ఉద్యోగ కల్పనకై రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన డీట్ యాప్ లో కళాశాలల విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అధికారులు ఈ యాప్ పై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. డైట్ యాప్ లో తమ విద్యార్హతలతో పేరును నమోదు చేసుకోవడం ద్వారా వివిధ ప్రైవేటు కంపెనీలు, పరిశ్రమలు వారికి అవసరమయ్యే ఉద్యోగులను నియమించుకుంటుందని తెలిపారు. నిరక్షరాస్యులు కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఈయాప్ లో తమ పేరును నమోదు చేసుకోవచ్చునన్నారు. నిరుద్యోగులు ఇచ్చిన సమాచారం క్రోడీకరించుకొని యాప్ లో ఆన్లైన్ రెస్యూమేను పొందుపరుస్తుందని తెలిపారు. ఆ సమాచారం ఆధారంగా కంపెనీలు నిరుద్యోగుల్ని సంప్రదిస్తాయని తెలిపారు. ఇందులో తమ పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా నైపుణ్యానికి తగ్గ వేతనం లభిస్తుందన్నారు. పలు కంపెనీలో ఖాళీలను డీట్ యాప్ లో పొందుపరుస్తాయని తెలిపారు. డీట్ యాప్ నిరుద్యోగులకు కంపెనీలకు మధ్య వారధిలా పని చేస్తుందన్నారు. ఈ యాప్ ద్వారా నిరుద్యోగులు పారదర్శకంగా తమ విద్యార్హతకు తగిన ఉద్యోగాన్ని పొందవచ్చు అన్నారు. నిరుద్యోగులకు అప్రెంటిస్, ఇంటర్న్ షిప్ ల సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తుంది అన్నారు. ఇప్పటివరకు ఈ యాప్ లో నమోదు చేసుకున్న జిల్లా నిరుద్యోగుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు జిల్లాకు చెందిన ప్రజలు అనధికారిక ఏజెంట్ల ద్వారా ఇతర దేశాలకు ఉపాధి కోసం వెళ్ళినట్లయితే వారి వివరాలను వారి కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కార్మిక శాఖ కార్యాలయంలో వారి ఆధార్ కార్డుతో రేపటి నుంచి 26 వ తేదీ లోపు సంప్రదించి వివరాలు నమోదు చేయించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9866072044 నంబరును సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, సిపిఓ జీవరత్నం, మెప్మా పిడి సుభాష్, జిల్లా కార్మిక అధికారి ముత్యం రెడ్డి, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

**ఆదిలాబాదు టౌన్,సూర్య మేజర్ న్యూస్ :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ లోని స్థానిక ఎన్టీఆర్ చౌక్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా




సీనియర్ నాయకులు అల్లూరి రాజారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహా నేత, పటేల్, పట్వారి వ్యవస్థ రద్దుచేసి అదేవిధంగా మహిళలకు సమాన హక్కును కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ ,ఆయన తెలుగు ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని, తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని, పేద ప్రజల కోసం అహర్నిశలు సేవలను అందించి, పేద ప్రజల గుండెల్లో నిలిచిన మహా నేత ఎన్టీఆర్ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువత నాయకులు గాలిపెల్లి నాగన్న, సోమా గంగారెడ్డి, కాడే రాములు, ఆకుల రాము, నూనెవర్ సతీష్, కదరాపు దేవిదాస్, శ్రీనివాస్ రెడ్డి, ఓసా ప్రమోద్, జక్కుల సుభాష్,మహిళా నాయకురాలు గంగమ్మ, అంబుబాయ్,నాయకులు చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లిలో ...**

బెల్లంపల్లి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఘనంగా శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ మాజీ అధ్యక్షులు ఎస్సీ ఎల్ యు ప్రధాన కార్యదర్శి టి.మణి రామ్ సింగ్




మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం హర్నిశలు కృషిచేసిన గొప్ప నాయకుడు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత ప్రజల యొక్క సంక్షేమం గురించి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడు అలాగే పటేల్ పట్టు వారి వ్యవస్థ రద్దు, మండల వ్యవస్థ పునరుద్ధరణ, జనతా వస్త్రాలు, రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళా డాక్రా గ్రూపులు, వడ్డీ లేని రుణాలు, ఇంకా అనేకమైనటువంటి సంక్షేమ పథకాలను అమలు చేసిన మహనీయుడు అలాగే సింగరేణిలో కూడా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి సింగరేణిలో పరుగు పందెం ద్వారా 40వేల మందికి ఒక్క నయా పైసా కూడా తీసుకోకుండా పరుగు పందెం ద్వారా సింగరేణిలో ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగిందని, ఈరోజు సింగరేణి మూడు పువ్వులు ఆరు కాయలు లాగా సింగరేణి బిఎఫార్లోకి వెళ్లకుండా సింగరేణిని రక్షించి పది శాతం లాగోల వాటా ఇప్పించిన ఘనత ఆ మహనీయునిదని, ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఓ ప్రకటనలో తెలియజేశారు.

## పురపాలక ఎన్నికల సాధనే లక్ష్యంగా పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం

**మందమర్రి, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్.**

ఏజెన్సీ యాక్ట్ అమలుతో 30 ఏండ్లుగా స్థానిక ఎన్నికలు లేకపోవడంతో మందమర్రి మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడుతుందని,మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించేవరకు మున్సిపల్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని పొలిటికల్ జేఏసీ నాయకులు అన్నారు. మున్సిపల్ ఎన్నికల సాధనే లక్ష్యంగా భాజపా, బీఆర్ఎస్, సిపిఐ, జనసేన, బిఎస్పి, కాంగ్రెస్ పార్టీ మినహా మిగతా పార్టీలన్నీ ఏకమై మున్సిపల్ ఎన్నికల సాధనే లక్ష్యంగా సమైక్య పోరాటనికి సిద్ధమయ్యాయి. శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ పొలిటికల్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలు జరగాలంటే అన్ని పార్టీలతో పాటు కుల సంఘాలు ఏకమై పట్టణ చిక్కుముడి తెగాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తేనే పట్టణంలో ఎన్నికల నిర్వహణ సాధ్యమని అన్నారు.ఏజెన్సీ ప్రాంతమైన ఊరు మందమర్రి గ్రామాన్ని గ్రామపంచాయతీగా చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వారు స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతమైన ఊరు మందమర్రి కి, మందమర్రి పట్టణానికి న్యాయం జరగాలంటే 1950 యాక్ట్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతంగా కేటాయించిన సరిహద్దులను గుర్తించి గ్రామపంచాయతీగా ప్రకటించి మిగతా పట్టణ ప్రాంతానికి మున్సిపల్ ఎన్నికలు జరిగే విధంగా కృషి చేస్తే పట్టణం అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు జరిగే విధంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చొరవచూపి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి మున్సిపాలిటీ ఎన్నికలు జరిగే విధంగా కృషి చేయాలని వారు కోరారు. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఈ నెల 20 వ తారీఖున మున్సిపల్ కమిషనర్ కు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఎన్నికల అంశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లి మున్సిపల్ ఎన్నికలు జరిగే విధంగా రాజీలేని పోరాటం చేస్తామని, మున్సిపల్ ఎన్నికల సాధన కోసం పొలిటికల్ జేఏసీ పోరాటానికి అన్ని కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా పొలిటికల్ జేఏసీ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ పొలిటికల్ జేఏసీ కన్వీనర్గా అందుగుల శ్రీనివాస్,కమిటీ కో కన్వీనర్లుగా మేడిపల్లి సంపత్, బండారు సూరిబాబు, సప్పిడి నరేష్, రంగు శ్రీనివాస్, కొంగల తిరుపతిరెడ్డి, ఎండి అబ్బాస్, ముల్కల్ల రాజేంద్రప్రసాద్, మాయ రమేష్, ఆసాది సురేష్,రాయబారపు వెంకన్న, ఎండి రసూల్‌లను ఎన్నుకున్నారు.



## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల అందజేత

**లోకేశ్వరం,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆయా గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కులను ముధోల్ ఎమ్మెల్యే




పవర్ రామారావు పటేల్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడపడుచులకు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్, మండల అధ్యక్షులు,ఆయా గ్రామాల తాజా మాజి సర్పంచులు,ఎంపీటీసిలు,మండల నాయకులు,కార్యకర్తలు,మండల ఆయా సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## బడి బయట పిల్లల సర్వే

**వాంకిడి జనవరి 18సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి. మండలంలోని సామేల, ఒడ్డెరవాడ గ్రామాలలో శనివారం సీఆర్పి దుర్గం సందీప్ ఆధ్వర్యంలో బడి బయటి పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన సెండె సాయినాథ్, అదే తిరుపతిలను బడి మానేసిన పిల్లలుగా గుర్తించి వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బడి బయటి బాలికలు ఉంటే కస్తూరిబా గాంధీ పాఠశాలలో,బాలురులను అర్బన్ గురుకుల పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే 15 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు 10వ తరగతి, ఇంటర్ చదివి ఫెయిల్ అయి చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్ విధానంలో అడ్మిషన్లు కల్పించడమే కాకుండా పరీక్ష ఫీజులు కూడా ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. గ్రామంలో ఎవరైనా ఇలాంటి బాల,బాలికలు ఉంటే 9666665253 నంబరుకు సమాచారం అందించాలని, వెంటనే వివరాలు నమోదు చేసుకుని పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందని సూచించారు.



## అటవీ సరిహద్దులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలి ఎఫ్ఆర్ఓ రామకృష్ణ

**సారంగాపూర్, జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

అటవీ సరిహద్దులు అన్యకారాంతం కాకుండా చూడాలని నిర్మల్ జిల్లా



సారంగాపూర్ మండల్ అడెల్లీ రెవెన్యూ ఫారెస్ట్ సరిహద్దులను శనివారం ఎఫ్ఆర్ఓ రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ సరిహద్దులు అన్యాక్రాంతం కావద్దని, ఇంకోరోచ్మెంట్ కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. వీరి వెంట డిప్యూటీ ఆర్వో నజీర్ ఖాన్, ఎఫ్‌బిఓ.సప్న తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా 20వ మహా పాదయాత్ర

**బెజ్జూర్,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని ఎల్కపల్లి(బి) అభయాంజనేయ స్వామి ఆలయం నుండి శనివారం చెప్రాలకు 20వ మహా పాదయాత్ర ప్రారంభమైంది.ఇట్టి పాదయాత్రను బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు డా.కొత్తపల్లి శ్రీనివాస్,ఎస్ఐ కె.ప్రవీణ్ కుమార్,కంకాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సులువ కనకయ్య,శ్రీ రంగనాయక స్వామి ఆలయ కమిటీ



అధ్యక్షుడు తంగెడిపల్లి మహేష్ జెండా ఊపి ప్రారంభించారు.భాజా భజంత్రీలతో ఉత్సాహంగా భక్తులు పాదయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్కపెల్లి ఆలయ ప్రాంగణంలో పాదయాత్ర భక్తులకు కేశెట్టి శ్రీనివాస్,బెజ్జూర్ శ్రీ రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో సామల వెంకటేశం తేనేటి విందు ఏర్పాటు చేశారు.సబ్ స్టేషన్ సమీపంలో తాజా మాజీ ఎంపిటిసీ పర్వీన్ సుల్తానా జావిద్ భక్తులకు వాటర్ బాటిల్లు,బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.నాగుల్వాయి వద్ద గ్రామస్తులు అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్కపల్లి ఆలయ కమిటీ అధ్యక్షుడు కొట్రంగి రామకృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్,పాదయాత్ర నిర్వాహకులు కొండవీటి భాస్కర్ రాజ్,పుల్లూరి సతీష్,వివిధ పార్టీల నాయకులు,సామల తిరుపతి,దిగంబర్,సంతోష్,రాకేష్, నికాడి బాపురావు,పద్మాకర్,తిరుపతి భక్తులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధనకై టెలికాన్ఫరెన్సు





**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో క్యాంప్ కార్యాలయం నుండి శనివారం టెలికాన్ఫరెన్ నిర్వహించి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు జిల్లా పాలనాధికారి రాజర్షి షా దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలంటే వచ్చే నెలన్నర రోజులు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధవహించి , చదువు పైనే దృష్టిసారించేలా చూడాలని అన్నారు. ఉదయం 5.00 గంటల కు నిద్ర లేపి చదువుకోవాలని చెప్పాలని, పరీక్షలు అయ్యేంతవరకు వేరే పని చెప్పకూడదని, ఇంట్లో పనులు, వేరే ఇతర పనులు చెప్పకుండా కేవలం చదవు పైనే దృష్టి కేంద్రీకరించేలా చూడాలని, టివి.,మొబైల్ చూడనివ్వకూడదని తెలిపారు.విద్యార్థులు ఇంట్లో ఎలాంటి ఒత్తిడికిలోను కాకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని, దీనివల్ల ప్రశాంతంగా చదువుకొని పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి బాసర ఐఐటి లో సీట్లు సాధించవచ్చని , భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, అందుకు తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ మీ పాప, బాబు ఎలా చదువుతున్నారు? బాగా చదువుతారా? ఇంట్లో ఎలా ఉంటారు? తదితర అడిగి తెలుసుకొని విద్యార్థులు బాగా చదివేందుకు మీ వంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు.టెలి కాన్ఫరెన్స్లో పదవతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు 4045 మంది పాల్గొన్నారని, తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి పదవతరగతి విద్యార్థుల వివరాలు, సిలబస్ వివరాలు, వేకప్ కాల్స్కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకొని జిల్లా కలెక్టర్ స్వయంగా తానూ ఉదయం 5 గంటల లేచి 7 గంటల వరకు చదివి పాఠశాలకు వెళ్లేదని క్రమబద్ధంగా పాఠ్యాంశాలను నేర్చుకొని ఈ రోజు మీ ముందు జిల్లా కలెక్టర్గా విధులు నిర్వహిస్తున్నానని,దీనికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతగానో ఉందన్నారు. ప్రణాళిక బద్ధంగా చదివించాలని పదవతరగతి లో మంచి ఫలితాలు సాధించి బాసర ఐఐటి కళాశాలలో సీట్లు సంపాదించాల్సిందిగా కోరారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల పనితీరును కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రణీత, డీసీబీ సెక్రటరీ గజేందర్, ఆరోగ్య పాఠశాల అనుసంధాన కర్త అజయ్, విద్యార్థులు తల్లిందండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### రేషన్ కార్డుల జాబితాలో పేరు లేదని

# ఆందోళన చెందకండి

### - కులగణన ఆధారంగా అర్హత గల ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు - తహసిల్దార్ సతీష్ కుమార్

**మందమర్రి, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుని ఉండి సర్వే జాబితాలో పేరు లేనివారు ఆందోళన చెందవద్దని, తహసిల్దార్ కార్యాలయంలో, గ్రామ సభల్లో మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని మండల తహసిల్దార్ సతీష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులగణన ఆధారంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తుందని తెలిపారు. పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యులను చేరుస్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసి జాబితాలో పేరు లేనివారు తమ ఆధార్ కార్డు, ప్రజాపాలన రసీదు, మీ సేవ అప్లికేషన్, మొబైల్ నంబర్ల ద్వారా మండల తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



## భైంసాలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**భైంసా టౌన్,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని జనసేన,తెలుగుదేశం పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి,విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత పేరు, ప్రఖ్యాతలు గావించిన మహనీయుడని,అలాగే అపురూపమైన నటన కౌశల్యంతో యుగపురుషుడిగా పేరుగాంచారని కొనియాడారు.అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ ముఖ్య



మంత్రి పవన్ కళ్యాణ్ ప్రజలందరికి అనేక సంక్షేమ పథకాలు, పెన్షన్స్ ప్రతి నెల క్రమం తప్పకుండ ప్రజలకు అందజేస్తు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రజా క్షేమంకోసం పాటు పడుతున్నారని అన్నారు.కాని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఇప్పటి వరకు పెన్షన్ల ఊసెత్తే పరిస్థితి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా నాయకులు మోహన్,విఠల్,తెలి రాజు,బ్రహ్మయ్య,భూమేష్,షేక్ అఫ్జల్,రమాకాంత్,సంజు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

**నిర్మల్ ప్రతినిధి జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావుఅన్నారు.శనివారం మామడ ఉన్నత పాఠశాలను సందర్శించి,పదవ తరగతికి బోధించే





విషయ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పరచి, విద్యార్థుల ఎఫ్1ఏ నోటు పుస్తకాలు,నోట్ బుక్స్,ప్రాజెక్ట్ బుక్స్ పరిశీలించారు. అలాగే విద్యార్థుల ప్రగతిని తెలిపే మార్క్స్ జాబితాను పరిశీలించారు. జాబితాను కార్యాలయ గది మరియు తరగతి గదిలో ప్రదర్శనగా ఉంచాలన్నారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా అత్యవసరమైతే తప్ప సెలవులు వినియోగించుకోరాదని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులతో చర్చించి, విద్యార్థులు వెనుక బడిన అంశాలను గుర్తించి,పునశ్చరణ చేయాలని వారికి సూచించారు.ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి గదిలోకి వెళ్ళి,పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని, ఉదయం సాయంత్రం వేళ నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరులో ఉండాలని, ఉపాధ్యాయులు చెప్పే అంశాలను జాగ్రత్తగా విని,తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలని, వారు నిర్వహించే ప్రత్యేక పరీక్షలు రాస్తూ,వెనుకబడిన విషయాల పట్ల పునశ్చరణ చేసుకోవాలని సూచించారు. గత రెండు సం.లు జిల్లా పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం వచ్చిందని,ఇక మీరు కష్టపడితే ఈసారి కూడా మనం మొదటి స్థానం సాధించి, హ్యాట్రిక్ నమోదు చేయగలం అని సూచించారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ప్రతీరోజు ప్రధానోపాధ్యాయులు కూడా తరగతులను పర్యవేక్షించాలని, విద్యార్థులకు స్నాక్స్ అందించే ఏర్పాటు చేసుకోవాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్, జిల్లా పరీక్షల బోర్డ్ సహాయ కార్యదర్శి భానుమూర్తి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎన్టియూసి కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శిగా బన్న లక్ష్మణ్ దాస్

**కాసిపేట, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి డివిజన్ కాసిపేట మొదటి గనిలో విధులు నిర్వహిస్తున్న బన్న లక్ష్మణ్ దాస్ ఐఎన్టియూసి కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శిగా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల బలోపేతానికి కృషి చేసిన సందర్భంగా ఐఎన్టియూసి సెంట్రల్ కమిటీలో స్థానం కల్పించిన నందుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయనున్నట్లు తెలిపారు.



## నవోదయ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి

**నిర్మల్ జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ కొండాపూర్లో గల సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష జరుగుతున్న విధానాన్ని శనివారం జిల్లా విద్యాధికారి రామా రావు తనిఖీ చేశారు.జవహర్ నవోదయ విద్యాలయాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించే నవోదయపరీక్షకు జిల్లాలో నిర్మల్ లో 3, భైంసా లో 3 కేంద్రాలు కేటాయించామని, ఈ 6 కేంద్రాలలో 1479 మంది పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొత్తం 1310 మంది పరీక్షకు హాజరయ్యారని, 169 మంది గైరాజరయ్యారని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్న తీరును అన్నీ గదులు తిరిగి, తనిఖీ చేశారు. పరీక్ష అనంతరం , పరీక్షల్లో విద్యార్థుల విజయాన్ని కోరుతూ, వారితో ఫోటోలు కూడా దిగారు.అలాగే జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ పద్మ నిర్మల్, మంజులాపూర్ లోని విజయ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న నవోదయ ప్రవేశ పరీక్షను తనిఖీ చేశారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్ లు, ముఖ్య పర్యవేక్షకులు, శాఖాధికారులు, జిల్లా పరీక్షల బోర్డు సహాయ కార్యదర్శి భానుమూర్తి, ఇన్విజిలేటర్ లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. శనివారం కుంటాల మండలం లింబా (కే) గ్రామంలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. గ్రామ శివారులోని ఆయా సర్వే నంబర్లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో క్షేత్ర స్థాయి పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చేందుకు వీలుగా సాగుకు యోగ్యమైన భూములను సర్వే నెంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా ఆహార భద్రతా కార్డులను అర్హత కలిగిన కుటుంబాలకు అందించేందుకు వీలుగా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికార బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నాటికి ఆయా పథకాల కింద అర్హులైన వారి జాబితాలను రూపొందించి, 21 నుండి 24వ తేదీ వరకు ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మండల స్పెషల్ ఆఫీసర్ల పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్రామ సభలలో వాటిని ప్రవేశపెట్టి చదివి వినిపించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ ఆమోదం మేరకు లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్ లో నమోదు చేస్తామన్నారు. ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకు శ్రీకారం చుట్టి లబ్దిదారులకు ప్రయోజనం చేకూర్చనుందని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కుంటాల మండల కేంద్రంలోని పశు వైద్య శాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఆసుపత్రిపరిసరాలను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచాలని, పచ్చదనం పెంపొందేలా విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. ఆస్పత్రిలోని అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. డ్రగ్స్ స్టోర్ రూమ్ ని పరిశీలించి గడువు తీరిన మందులను వెంటనే తీసివేయాలని రికార్డులలో పక్కాగా నమోదు చేయాలని సూచించారు. అనంతరం పౌర సేవా కేంద్రం, మండల గ్రంథాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బైంసా ఆర్డీఓ కోమల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డి ఎస్ ఓ కిరణ్ కుమార్, తహసీల్దార్ అజీజ్, తదితరులు ఉన్నారు.

## విద్యుత్ అదాలత్ కు విశేష స్పందన

**బెజ్జూర్జ,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన విద్యుత్ అదాలత్ లో 38 దరఖాస్తులు వచ్చినట్లు ఏఈ అంజన్ కుమార్ తెలిపారు. వివిధ సమస్యలతో వచ్చిన దరఖాస్తుల్లో 10 పరిష్కరించబడ్డాయని, మిగతావి కూడా త్వరలోనే పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ అజయ్,జూనియర్ అసిస్టెంట్ వెంకటేష్,సిబ్బంది ధర్మయ్య,బాలాజీ,మల్లేష్,అశోక్ పాల్గొన్నారు.

## అంగన్ వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ,జనవరి 18. సూర్య మేజర్ న్యూస్:**




ప్రతి గ్రామం గల్లీలలో సిసి రోడ్లు వేయిస్తానని గ్రామ సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండలంలోని దర్భతంగా గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ 12 లక్షల నిధులతో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గల్లీలలో సిసి రోడ్లు వేయిస్తానని అన్నారు. గ్రామలలో సమస్యలు ఉంటే చెప్పాలని అన్నారు మీకు నేను ఒక అన్నగా ఉండి సమస్యలు పరిష్కరిస్తారని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు ఆడే బలిరాం నాయక్, సుజిల్ , ఎంపీపీ సజన్, శ్రీనివాసరెడ్డి, దేవేందర్ రెడ్డి, ఓరుస రాజేశ్వర్ , గ్రామస్థులలు ఉన్నారు.

## క్రీడల్లో గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రధానం

**కెరమెరి సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఇందాపూర్ సమీపంలో పోతురాజు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలు ముగిసాయి. ఈ సందర్భంగా గెలుపొందిన జట్లకు మాజీ ఎంపీపి పెందూర్ మోతిరాం పోతురాజు ఆలయనిర్వహణ కమిటీ అధ్యక్షులు సీడాం ధర్మ, ఆలయ కమిటీ చైర్మన్ సిడాం రాజు చేతుల మీదుగా మానిక్ గూడ జట్టుకు మొదటి బహుమతి ఎమ్మెల్యే కోవ లక్ష్మీ తరపున 7777/విరూపాయలు,. నగదు బహుమతి, ద్వితీయ బహుమతి కోలాం కోతారీ జట్టుకు 5555 రు.. నగదును మాజీ వైస్ ఎంపీపి సయ్యద్ అబ్దుల్ కలాం తరుపున వారి తనయుడు అందించారు. మూడవ బహుమతి కెరమెరి జట్టుకు 3333 రూపాయలు ఆలయ కమిటీ నిర్వహకులు అందించారు. ఈ కార్యక్రమంలో మారు కుల సంఘాల నాయకులు కుడ్మేత సోము,మాడవి భరత్ భూషణ్, ఆత్రం చందన్ శావ్,రాము, భీము తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐ గా పదోన్నతి పొందిన
# మాలెం నర్సయ్యకు సన్మానం

**బెల్లంపల్లి, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ మాలెం నర్సయ్య ఎస్ఐగా పదోన్నతి వచ్చినందుకు మాల మహానాడు బెల్లంపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఐ నర్సయ్యను శాలువాతో సన్మానించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల గోపి, బెల్లంపల్లి పట్టణ ప్రదాన కార్యదర్శి పైడిమల్ల చంద్ర శేఖర్,పట్టణ మాజీ అధ్యక్షులు బందెల మురళి, పట్టణ కోశాధికారి పట్నం చక్రధర్, పట్టణ గౌరవ అధ్యక్షులు సుంకితం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో
# ఇంపాక్ట్ వ్యక్తిత్వ వికాస తరగతులు

**భైంసా టౌన్,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

ఆనందిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జనవరి 20, 21 తేదీల్లో భైంసాలోని గౌరీ శంకర్ గార్డెన్,ముదోల్లోని బాస్వ గార్డెన్లలో ఇంపాక్ట్ వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించబడనున్నాయి. ఈ సెమినార్లో పదవ తరగతి,ఇంటర్మీడియట్,డిగ్రీ విద్యార్థులు,యువత,పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు,వ్యాపారవేత్తలు, నిరుద్యోగ యువత పాల్గొంటారని ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ తెలిపారు. అంతేకాకుండా అన్ని రంగాల వారికి ఉపయోగకరంగా ఉండే ఈ సెమినార్ వారి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంప నాగేశ్వర్ రావు-ఇంపాక్ట్ ఫౌండర్,శ్రీనివాస్ సోను-ఇంపాక్ట్ నేషనల్ ప్రెసిడెంట్,కేవీ ప్రదీప్-సీనియర్ నటుడు, వేణుకల్యాణ్-లైఫ్ కోచ్,శ్రీహరి తిరునగరి-సైకాలజిస్టు,శ్యాం రాథోడ్-ప్రముఖ ఉపాధ్యాయులు,అమోఘ్ దేశపతి-రిఫ్లెక్షన్స్ ఛానెల్ ఫౌండర్,కె.మాధవి,శ్రీధర్ వీరమల్ల,సతీష్ తుము తదితరులు పాల్గొంటారని వాడేకర్ లక్ష్మణ్ శనివారం ప్రకటనలో తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన నవోదయ పరీక్ష

**బోథ్, జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలికల) బోథ్లో శనివారం నవోదయ పరీక్షలు



నిర్వహించడం జరిగింది. సెంటర్ లో మొత్తం విద్యార్థులు 271కాగా, హాజరైన విద్యార్థులు 230 గైరాజరైన విద్యార్థులు 41 ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్ష నిర్వహించామని జవహర్ నవోదయ విద్యాలయ కాగజ్ నగర్ రూట్ ఆఫీసర్ రామావత్ శ్రీనివాస్ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సి.యస్. జి సంగీత తెలిపారు.

## వన్యప్రనులను వేటాడితే కఠిన చర్యలు

**బోథ్, జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

అటవీ సంరక్షణ వన్యప్రాణ సంరక్షణకు సంబందించిన పోస్టర్లను స్థానిక అటవీశాఖ కార్యాలయంలో అటవీశాఖ అదికారులు శనివారం విడుదల చెశారు. ఈసందర్భంగా ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ ప్రమోద్ మాట్లాడుతూ అంటే, వన్యప్రాణులను కాపాడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అడవులన నరకడం,వన్యప్రనులను ఉచ్చుపెట్టి పట్టుకోవడం,విద్యుత్తు అమర్చి హత మార్చడం చట్టరీత్య నేరమని అన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వన్యప్రనులను హతమారిస్తే కనిష్టంగా 3 సంవత్సరాల నుంచి 7 సంవచ్సరాల వరకు శిక్ష ,25 వేల నుంచి ముపైవేల వరకు జరిమానా కూడా విధించడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రెంజ్ ఆఫీసర్ ఆమర్ సింగ్ ఎఫ్.ఎస్.ఓలు నాగోరావు,ముంతాజ్,జూనియర్ అసిస్టెంట్ పరషురాం, ఎఫ్.బి.ఓలు సంధ్యారాణి,ధనరాజ్ అనిల్ రాదెశ్యాం తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ బ్యాంక్ భైంసా ఆధ్వర్యంలో దాదాపు నిరుపేదలకు అన్నదానం

**లోకేశ్వరం,జనవరి 18,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండల కేంద్రానికి చెందిన కీ.శే.గడ్డం లక్ష్మి రెండవ వర్ధంతి సందర్భంగా వారి కుమారులైన గడ్డం నరసింహ రెడ్డి(మాజీ బ్యాంక్ మేనేజర్)భైంసా ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిరుపేదలకు అన్నదానం చేయమని కోరడంతో అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం ఆంజనేయులు ఆ డబ్బులతో వంట వండుకొని భైంసా,వానల్ పాడ్ ప్రాంతంలోని ఇటుక బట్టిలలో ఎ ని చే స ు న నిరుపేదలకు,మహారాష్ట్ర వలస కూలీలకు దాదాపు 110 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫుడ్ బ్యాంక్ చైర్మన్ ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ అన్నదానానికి సహకరించిన దాతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు పుట్టినరోజులు,పెండ్లి రోజులకు అయ్యే ఖర్చుల డబ్బులతో నిరుపేదల ఆకలిని తీర్చి సహాయపడాలని కోరారు.



అర్హత గల ప్రతి ఒక్కరికి

# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

**- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని





జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో రేషన్కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గతంలో మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన కార్యక్రమంలో సేకరించిన సమాచారం, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తుల వివరాలు కంప్యూటరైజ్ చేయబడతాయని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డు కలిగి ఉండి కుటుంబ సభ్యుల నమోదు, విభజన అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు ప్రక్రియకు సంబంధించి ప్రతి రోజు నివేదికను జిల్లా ఇన్చార్జ్ మంత్రికి సమాచారం అందించాలని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కాని రాళ్లు, గుట్టలు, కాలనీలు, ఇండ్ల వెంచర్లు, లే-అవుట్లు, నాలా భూములు, వివిధ అభివృద్ధి పథకాల కొరకు ప్రభుత్వం సేకరించిన భూములు జాబితా నుండి తొలగించాలని తెలిపారు. ఆయా జిల్లాలోని భూములను, వివరాలను రెవెన్యూ రికార్డులతో సరి చూసి గ్రామసభకు ముందుగానే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తించేలా చూడాలని తెలిపారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల అనంతరం అర్హుల జాబితాలో మట్టిగోడలతో నిర్మించిన ఎ.సి. షీట్స్, పెంకులు, రేకులు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల యాప్లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను గుర్తించాలని, జాబ్ కార్డు కలిగిన కుటుంబాలలో ఇంటి పెద్ద పురుషుడు ఉ న్నట్లయితే ఆ ఇంటి మహిళ పేరిట జాబ్ కార్డు మార్పు చేసుకొని, బ్యాంక్ ఖాతా వివరాలను అందించినట్లయితే సంబంధిత ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. 2023లో గ్రామపంచాయతీలను పురపాలక సంఘాలుగా మార్చిన గ్రామాలకు కూడా ఈ పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 21 నుండి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో అందరూ నిబద్ధతతో పని చేయాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో రేషన్కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు సేకరించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలోని 16 మండలాలో 11 వేల 767 ఇండ్లు ఉండగా 7 వేల 927 ఇండ్లు సర్వే చేయడం జరిగిందని, 7 మున్సిపాలిటీలలో 18 వేల 788 ఇండ్లు ఉండగా 14 వేల 25 ఇండ్ల నుండి వివరాలు సేకరించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 35 వేల 956 రేషన్ కార్డులలో అదనపు సభ్యుల నమోదు కొరకు దరఖాస్తులు అందాయని, పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలి

**- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**నిర్మల్ జనవరి 18, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం నూతనంగా అమలు చేయబోవు ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, లబ్ధిదారులను గుర్తించేందుకై గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించాలన్నారు. సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందన్నారు. ఇందుకుగాను వ్యవసాయ శాఖ అధికారులు పంటలను సాగు చేసే భూములను గుర్తించి నివేదికలను సిద్ధం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సభలు, పట్టణ ప్రాంతాల్లో వార్డు సభలు నిర్వహించి అంతిమ లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలన్నారు.ఈ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు.అనంతరం మంత్రులు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాల లబ్ధిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలని తెలిపారు. అర్హుల ఎంపికను ఎలాంటి తప్పిదాలు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఉన్నతాధికారులందరూ సర్వే తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ లోని సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్వహిస్తున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈనెల 21 నుంచి గ్రామ వార్డు సభలను నిర్వహించి సమగ్ర అంతిమ లబ్ధిదారుల జాబితాను వెల్లడిస్తామని తెలిపారు. నాలుగు పథకాల ఎంపికకు సంబంధించి క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి ఎప్పటికప్పుడు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న సర్వేను సమీక్షించాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డి సి ఎస్ ఓ కిరణ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అలర్హులైన ప్రతి ఒక్కరికి

# రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు



**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని, ఇదొక నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సమాచార పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, జౌళి, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.శనివారం హైదరాబాద్ నుండి నూతన రేషన్ కార్డులు జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర



పథకాలపై రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్ శాంతి కుమారిలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు ఐడీఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ తోత్రే అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన చిట్ట చివరి వ్యక్తికి పథకాలు అందచేయు కార్యక్రమం కొనసాగుతూనే వుంటుందని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కుల, సామాజిక, ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా పేర్లు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వీటిల్లో ఎవరైనా పేర్లు రాని వారుంటే ఈ నెల 21వ తేది నుండి జరిగే గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోవాలని మంత్రులు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హుడికి పథకాలు అందజేస్తామని, ఇప్పుడు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అర్హులైన అందరికి రేషన్ కార్డులు అందజేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంత్రులు వివరించారు.

## నూతన ప్రభుత్వ పథకాల అమలుకై క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సర్వే

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :** నూతన ప్రభుత్వ పథకాల అమలుకై క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సర్వేను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే ప్రారంభమైందని తెలిపారు. శనివారం రాత్రి రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టర్లకు పలు కీలక సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పథకాల అమలు కోసం సర్వేలో పేర్లు రాని ప్రజలు తమ దరఖాస్తులను అందజేసేందుకై ప్రజా పాలన



కేంద్రాలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. పథకాల అమలుపై ఎటువంటి దుష్ప్రచారం చేయరాదన్నారు. పథకాల అమలు పై ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న ప్రజాపాలన కేంద్రాల వద్ద అధికారులు నివృత్తి చేస్తారని తెలిపారు. గ్రామీణ స్థాయిలో ప్రత్యేక పర్యవేక్షక బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈనెల 21వ తేదీ నుంచి గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించి, పథకాల అమలు పై చర్చించి, ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు. పథకాలపై సర్వే అనేది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. వేరు వేరు పథకాలపై సర్వేకు సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఎటువంటి సందేహాలున్న ఆయా అధికారులను సంప్రదించవచ్చునన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

అర్హులందరికి

# రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

**- గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరణ**

**- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ**

**- జిల్లా కలెక్టర్లతో మంత్రులు పొంగులేటి, తుమ్మల, ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్**

**ఆదిలాబాదు బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్లు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియాని చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని ప్రకటించారు. ఇందులో ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారిచేసింది.ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డ్ల లబ్ధిదారుల జాబిత కులగణన (సామిజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొంది. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, గ్రామ సభల నిర్వహణ, తదితర అంశాలపై శనివారం నాడు డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా



కలెక్టర్లతో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పాలనాధికారి రాజర్షిషా,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ సీఈఓ జితేందర్, డిఆర్‌డిఓ.రవీందర్, సివిల్ సప్లై, వహీద్, డిఏఓ. శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుంది. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పులకై దరఖాస్తులు కూడా స్వీకరించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే , గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. ఈనెల 26 ప్రారంభించే నాలుగు పథకాలపై 21వ తేదీ నుండి ప్రారంభమయ్యే గ్రామసభల్లో ప్రజా అభిప్రాయలు/ ఫీడ్ బ్యాక్ లను తీసుకోవడంతో పాటు ఈ గ్రామ సభలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో కొత్తగా తీసుకున్న దరఖాస్తులు, ఎంపిడిఓ. కార్యాలయంలో ఇప్పటికే ఉన్న దరఖాస్తులను తగు రితీలో పరిశీలించిన తర్వాత మాత్రమే అర్హులైన లబ్ధిదారుల తుది జాబితాను



ప్రకటించడం జరుగుతుందని మంత్రులు స్పష్టం చేశారు. అర్హులైన తుది జాబితాలను ప్రకటించడానికి ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీచేయడం జరుగుతుందని తెలియ చేశారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు.రాష్ట్రంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొన సాగుతుందని వారు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. గతంలో వివిధ ప్రాజెక్టులకు,రహదారులకు,ఇతర ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం సేకరించిన భూముల వివరాలు తహసీల్దార్ల వద్ద ఉన్నాయని తెలిపారు. వ్యవసాయ అధికారులు,రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు కాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్నిబదిలీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్రంలో 156 గ్రామాలను మున్సిపాలిటీలలో కలపడం జరిగిందని, ఈ గ్రామాల్లో 2023 - 24 లో జరిగిన ఉపాధి హామీ పనుల జాబితాను పరిగణనలో తీసుకోవడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

## గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయండి

**- సి.ఎస్. శాంతి కుమారి**

ఈనెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను సి.ఎస్ శాంతి కుమారి ఆదేశించారు. గతం లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల మాదిరిగానే 21 నుండి జరిగే గ్రామ సభలకు కూడా చేపట్టాలని అన్నారు. ప్రతి రోజు ఒక గ్రామ పంచాయితీ లో మాత్రమే గ్రామ సభ నిర్వహించాలని, ఈ గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.

---

బ్యాంకులో రైతు పురుగుల మందు

# తాగి ఆత్మహత్య

**- బ్యాంక్ అధికారులు ఇబ్బందితోనే ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం**

**- బదిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి**

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**

దేశానికి అన్నం పెట్టే రైతన్న బ్యాంకులో ముందుకొచ్చి బ్యాంకర్లు పెట్టిన బాధలు భరించలేక, గ్రామంలో కుటుంబ సభ్యుల ముందు జరిగిన అవమానాన్ని భరించలేక రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బేల మండలంలోని రేణిగుడా గ్రామానికి చెందిన జదవ్ దేవరావ్ (60) శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఐసీఐసీఐసీఐ బ్యాంకులో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బేలా మండలానికి చెందిన వివిధ సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు బ్యాంక్ ఎదుట ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో,బ్యాంక్ అధికారులతో మాట్లాడే వివరాలను తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ కష్టపడుతూ వ్యవసాయం చేస్తూ రైతు ఐసీఐసీఐసీఐ బ్యాంక్‌లో తనకు ఉన్నటువంటి పొలాలను బ్యాంకులో మాడిగేట్ చేసి ?. నాలుగు లక్షల అప్పు తీసుకున్నాడు. ఆరు నెలలకు ఒకసారి వాయిదా పద్ధతిలో రుణాలు చెల్లిస్తూ వచ్చాడు. ఈసారి పంటలు సరిగ్గా పండగ పోవడంతో వాయిదా పద్ధతిలో చెల్లించాల్సిన డబ్బులు రెండు నెలలు ఆలస్యమైంది. ఈ విషయమై బ్యాంక్ అధికారులు తరచుగా ఇంటికి వెళ్లి రైతును డబ్బులు కట్టాల్సిందని ఇబ్బందులకు గురి చేశారు. మనస్థాపానికి గురైన రైతు పురుగుల మందు తాగి బ్యాంకులోని ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. వందల వేల కోట్ల బాకీలున్నటువంటి బడా బాబులకు నోటీసులు ఇస్తారు. రైతు వద్ద మార్టిగేట్ చేసుకున్న పొలాన్ని అమ్మిన రూపాయలు 50 లక్షలు వస్తాయన్నారు. ఉన్నటువంటి నాలుగు లక్షల అప్పును రైతును అవమానపరిచే విధంగా చేయడం సరి కాదన్నారు. బ్యాంకా అధికారులు హింసించడం వలన రైతు మరణానకి కారణమయ్యారన్నారు. ఈ విషయమై బ్యాంకు ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగిందని చనిపోయిన రైతు కుటుంబానికి ఏ విధంగా న్యాయం చేస్తారో తెలియజేయాలని సూచించమన్నారు.



---

అంగన్వాడి భవనానికి పర్మిషన్ ఇవ్వాలని

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన సామ రూపేష్ రెడ్డి

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్ :**

అదిలాబాద్ జిల్లా బేల మండలంలోని సాంగిడి గ్రామానికి మంజూరైన అంగన్వాడి భవనానికి స్థలం కేటాయించి ఇవ్వాలని అదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసి విన్నవించారు.గ్రామానికి అంగన్వాడి భవనం కోసం 12 లక్షలు మంజూరు అయ్యాయని కానీ స్థలం లేక ప్రశ్నార్థకంగా మారిందని కలెక్టర్‌కు వివరించారు.దీనిపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రాజార్షి షాలి సాంగిడి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అనువైన స్థలం ఉందని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి తెలుపగా జిల్లా విద్యాశాఖ అధికారితో



మాట్లాడి భవన నిర్మాణానికి అవకాశం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.అడిగిన వెంటనే సమస్యకు పరిష్కారం చూపిన జిల్లా కలెక్టర్ కు గ్రామస్తుల తరఫున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.కలిసిన వారిలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల నాగరాజు,కిరణ్ తదితరులు ఉన్నారు.

---

వీగాంలో బీఆర్ఎస్

# కార్యకర్తపై దాడి

**- బాధిత టిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య టిఆర్ఎస్**

**కన్నెపల్లి, జనవరి 18 సూర్య మేజర్ న్యూస్.**

కన్నేపల్లి మండలం వీగాంలో బీఆర్ఎస్ కార్యకర్త జిల్లపల్లి విఘ్నేష్పై గ్రామానికి చెందిన కొంతమంది కర్రలతో శుక్రవారం దాడికి పాల్పడ్డారు. బాధిత కుటుంబీకుల కథనం ప్రకారం. దాడి చేస్తున్న సమయంలో గ్రామస్థులు చూడడంతో వారు పరారయ్యారు. తీవ్రగాయాలపాలైన విఘ్నేష్ను కుటుంబ సభ్యులు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజకీయ కక్షలతోనే దాడులు చేశారని విఘ్నేష్ కుటుంబ సభ్యులు







ఆరోపించారు. మాజీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ కార్యకర్తలు, మా పార్టీ కార్యకర్తలను ఇలా కొట్టి భయభ్రాంతులను చేయడం సరి కాదని తెలిపారు. మా కార్యకర్తను కొట్టిన వ్యక్తులను పోలీసు వారు పట్టుకొని శిక్షించాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.